ANDHRAJYOTHY
ఆంధ్రజ్యోతి
5
పార్వతీపురం మన్యం
జిల్లా వార్తలు
గురువారం 13 జూన్ 2024



సాలూరుకు మూడోసారి మంత్రి పదవి

పార్వతీపురం, జూన్12 (ఆంధ్రజ్యోతి)/సాలూరు రూరల్: సాలూరు నియోజకవర్గానికి మూడోసారి రాష్ట్రమంత్రి వర్గంలో చోటు లభించింది. 1985లో సాలూరు నుంచి బోయిన రాజయ్య టీడీపీ ఎన్టీఆర్ ప్రభుత్వంలో రాష్ట్రమంత్రిగా పని చేశారు. గత వైసీపీ ప్రభుత్వంలో సాలూరు నుంచి పీడిక రాజన్నదొర ఉపముఖ్య మంత్రిగా, గిరిజన సంక్షేమశాఖ మంత్రిగా పని చేశారు. ప్రస్తుతం సాలూరు నుంచి రాష్ట్రమంత్రిగా గుమ్మిడి సంధ్యారాణికి పదవి లభించింది. వైసీపీ ప్రభుత్వంలోను, ప్రస్తుత కూటమి ప్రభుత్వంలో వరుసగా సాలూరుకు మంత్రి పదవులు రావడం విశేషం.



రాష్ట్రమంత్రిగా ప్రమాణస్వీకారం చేస్తున్న సంధ్యారాణి

టీచర్ టు మినిస్టర్

- తండ్రి వారసత్వంగా రాజకీయాల్లోకి..
- 1999 ఎన్నికల్లో కాంగ్రెస్ తరపున పోటీ
- 2009లో టీడీపీలో చేరిక..
- రెండుసార్లు ఎమ్మెల్యే.. ఒకసారి ఎంపీగా ఓటమి
- వైసీపీ ప్రలోభాలు, బెదిరింపులకు తలొగ్గని వైనం
- ఎమ్మెల్సీగా, పొలిట్‌బ్యూరో సభ్యురాలిగా సేవలు
- తొలిసారి ఎమ్మెల్యేగా గెలిచి మంత్రి పదవి కైవసం

సాలూరు రూరల్: టీచర్ నుంచి మినిస్టర్‌గా ఎదిగి అరుదైన రికార్డును సొంతం చేసుకున్నారు మంత్రి గుమ్మిడి సంధ్యారాణి. తండ్రి వారసత్వంగా రాజకీయాల్లోకి అడుగు పెట్టిన ఆమె ఎన్నో ఒడిదుడుకులను ఎదుర్కొన్నారు. 1999 ఎన్నికల్లో కాంగ్రెస్ తరపున పోటీ చేసి ఓటమి చెందారు. 2009లో టీడీపీలో చేరారు. ఆ తర్వాత రెండు సార్లు ఎమ్మెల్యేగా.. ఒకసారి అరకు ఎంపీగా పోటీచేసి ఓటమి చెందారు. అయినా నిరుత్సాహక పడక.. పట్టుసడలని దీక్షతో 2024 ఎన్నికల బరిలో దిగి అఖండ విజయన్ని దక్కించుకున్నారు. తొలిసారి ఎమ్మెల్యేగా గెలిచి మంత్రి పదవిని కైవసం చేసుకున్నారు. మొత్తంగా ఉపాధ్యాయురాలుగా పనిచేసి రాజకీయాల్లోకి వచ్చిన గుమ్మిడి సంధ్యారాణి ఎన్నో కష్టనష్టాలను ఎదుర్కొన్నారు తన చిరకాల వాంఛ ఎమ్మెల్యేగా గెలిచి.. రాష్ట్రమంత్రి వర్గంలో స్థానం సంపాదించారు.

● మక్కువ మండలం కవిరిపల్లిలో మార్చి 15, 1974లో జన్ని ముత్యాలు, పార్వతమ్మలకు ఆమె జన్మించారు. వియనగరం ఎంఆర్ కాలేజ్‌లో బీఎస్సీ చదివారు. విజయనగరంలో టీటీసీ చదివిన ఆమె గిరిజన సంక్షేమశాఖలో ఉపాధ్యాయురాలుగా పనిచేశారు. ఆమె మెట్టిన ఇల్లు సాలూరు నియోజకవర్గంలో మెంటాడ మండలం లింగాలవలస. ఆమె భర్త జయకుమార్ సాఫ్ట్‌వేర్ ఇంజినీరు. ఆమెకు కుమారుడు పృథ్వీ, కుమార్తె ప్రణతి ఉన్నారు. ఆమె తండ్రి జన్ని ముత్యాలు సైతం 1972 ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థిగా సాలూరు ఎమ్మెల్యేగా గెలిచారు. ఆయన రాజకీయ వారసత్వం పుణికిపుచ్చుకుని ఆమె రాజకీయాల్లో ఒడిదుడుకులు ఎదుర్కొని ఎమ్మెల్యేగా గెలిచారు. అనూహ్యంగా విజయం సాధించిన తొలిసారే రాష్ట్రమంత్రిగా అయ్యారు. ఆమె 2015 నుంచి 2021 వరకు టీడీపీ ఎమ్మెల్సీగా పనిచేయడం ఎమ్మెల్యేగా తొలిసారి ఎన్నికయ్యిన మంత్రి పదవి రావడానికి దోహదపడింది.

● తొలిసారిగా 1999లో కాంగ్రెస్ పార్టీ నుంచి సాలూరు అసెంబ్లీకి పోటీ చేశారు. ఆ ఎన్నికల్లో ఆమె టీడీపీ అభ్యర్థి ఆర్పీభంజ్‌దేవ్‌పై ఓటమి చవిచూశారు. అనంతరం 2004లో కాంగ్రెస్ టిక్కెట్ దక్కలేదు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడడంతో 2005 నుంచి 2007 వరకు స్త్రీ శిశు సంక్షేమశాఖ విశాఖ రీజియన్ చైర్‌పర్సన్‌గా పనిచేశారు. 2007 నుంచి 2009 వరకు ఎస్సీఎస్టీ కమిషన్ సభ్యురాలుగా పనిచేశారు. 2009లో కాంగ్రెస్ టిక్కెట్ లభించలేదు. దీంతో ఆమె 2009లో తెలుగుదేశంలో చేరిన తర్వాత సాలూరు టిక్కెట్ సాధించారు. 2009 ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థి పీడిక రాజన్నదొర చేతిలో 1,656 ఓట్ల తేడాతో ఓటమి చవిచూశారు. 2014లో టీడీపీ సాలూరు అసెంబ్లీ టిక్కెట్ దక్కలేదు. టీడీపీ అరకు ఎంపీ అభ్యర్థిగా పోటీ చేసి ఓటమి పొందారు. అయితే 2015లో ఆమె ఎమ్మెల్సీగా ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. 2019లో సైతం ఆమెకు టీడీపీ టిక్కెట్ దక్కలేదు. 2020 నుంచి 2023 వరకు టీడీపీ అరకు పార్లమెంటరీ అధ్యక్షురాలుగా కొన్నాళ్ల పనిచేశారు. టీడీపీ పొలిట్‌బ్యూరో సభ్యురాలుగా ప్రస్తుతం ఉన్నారు. 2024 ఎన్నికల్లో సాలూరు వైసీపీ అభ్యర్థి, ఉప ముఖ్యమంత్రి రాజన్నదొరపై ఆమె భారీ విజయం సాధించారు. ప్రస్తుతం రాష్ట్రమంత్రిగా ప్రమాణ స్వీకారం చేశారు.

నెరవేరిన కల

● రాష్ట్రమంత్రిగా సంధ్యారాణి ప్రమాణ స్వీకారం

పార్వతీపురం, జూన్12 (ఆంధ్రజ్యోతి)/ సాలూరు రూరల్: కొత్త ప్రభుత్వం కొలువుదీరింది.. రాష్ట్ర ముఖ్యమంత్రిగా టీడీపీ అధినేత చంద్రబాబు నాయుడు బుధవారం ప్రమాణ స్వీకారం చేశారు. మంత్రిగా జనసేన అధినేత పవన్ కల్యాణ్ కూడా ప్రమాణం చేశారు. కృష్ణా జిల్లా గన్నవరం మండలం కేసర పల్లిలో అట్టహాసంగా ఈ వేడుక జరిగింది. మంత్రులుగా మరో 23 మంది ప్రమాణం చేయగా.. వారిలో సాలూరు ఎమ్మెల్యే గుమ్మిడి సంధ్యారాణి కూడా ఉన్నారు. టీడీపీ కూటమి నుంచి ఆమె గెలు పొందారు. సాలూరు నుంచి తొలి మహిళా ఎమ్మెల్యేగా విజయం సాధించిన ఆమె 'గుమ్మిడి సంధ్యారాణి అనే నేను..' అంటూ రాష్ట్రమంత్రిగా ప్రమాణం చేశారు. టీవీల్లో ఈ దృశ్యం చూసిన సాలూరు నియోజకవర్గ వాసులు ఆనందంతో ఉప్పొంగిపోయారు. టీడీపీకి చెందిన సాలూరు శ్రేణులు, కార్యకర్తలు పెద్దసంఖ్యలో విజయవాడకు తరలివెళ్లి ఆమెకు శుభాకాంక్షలు తెలిపారు.

మంత్రుల సమావేశానికి హాజరు...

సీఎం చంద్రబాబు నాయుడు నివాసంలో బుధవారం సాయంత్రం జరిగిన రాష్ట్రమంత్రుల సమావేశానికి రాష్ట్ర మంత్రి గుమ్మిడి సంధ్యారాణి హాజరయ్యారు. ఈ సమావేశంలో రాష్ట్రాభివృద్ధికి సీఎం చంద్ర బాబునాయుడు పలు సూచనలు చేశారు. రాష్ట్రాభివృద్ధికి మంత్రులు కట్టుబడి ఉండాలని ఆయన ఆదేశించారు.

బయోడేటా...

పూర్తి పేరు: గుమ్మిడి సంధ్యారాణి
కులం: ఎస్టీ (కొండ దొర)
ప్రస్తుతం : రాష్ట్ర మంత్రి
పుట్టిన తేదీ: 15-3-1974
విద్యార్హత: బీఎస్సీ, టీటీసీ (విజయనగరంలో విద్యాభ్యాసం)
తల్లిదండ్రులు: జన్ని ముత్యాలు (సాలూరు మాజీ ఎమ్మెల్యే), పార్వతమ్మ
భర్త: గుమ్మిడి జయకుమార్ (సాఫ్ట్‌వేర్ ఇంజనీర్)
పిల్లలు: పృథ్వీ, ప్రణతి
సోదరులు: జన్ని రవికుమార్, జన్ని బాలరాజు
రాజకీయ ప్రవేశం : 1999లో కాంగ్రెస్‌లో చేరిక

వైసీపీ బెదిరింపులకు తలొగ్గక..

సాలూరు ఎమ్మెల్యే గుమ్మిడి సంధ్యారాణి కష్టకాలంలో టీడీపీ పార్టీపై విధేయతతో పనిచేయడమే మంత్రి పదవి తెచ్చిపెట్టిందని రాజకీయ పరిశీలకులు వ్యాఖ్యానిస్తున్నారు. 2019లో వైసీపీ ప్రభుత్వం టీడీపీ ఎమ్మెల్సీలపై ఆపరేషన్ ఆకర్ష్ నిర్వహించింది. వైసీపీ ఆమెకు పెద్దఎత్తున ప్రలోభపెట్టినా.. టీడీపీ లైన్‌కే కట్టుబడి ఉన్నారు. వైసీపీ ఎంత ఒత్తిడి తెచ్చిన పార్టీ మారలేదు. పైగా వైసీపీని ఎదుర్కోవడంతో పోరాటపటిమను చూపారు. దీనిని గుర్తించిన టీడీపీ అధిష్ఠానం ఆమెకు సాలూరు ఇన్‌చార్జిగా పదవి కట్టబెట్టింది. దీంతో సాలూరులో టీడీపీ బలోపేతానికి ఆమె మరింతగా కృషి చేశారు. 2024లో సరికొత్త ఎన్నికల ఎత్తుగడలతో విజయం సాధించారు. పార్టీకి ఆమె చూపిన విధేయత, ఎస్టీ సామాజిక వర్గం కావడంతో సామాజిక న్యాయ సూత్రం మేరకు తొలిసారిగా ఎమ్మెల్యేగా ఎన్నికైన ఆమెకు మంత్రి పదవిని టీడీపీ ఇచ్చింది.

మంత్రిపైనే ఆశలు..

- 'మన్యం'లో సమస్యలెన్నో..
- గత వైసీపీ ప్రభుత్వ పాలనలో అన్నింటా వెనుకబడిన వైనం
- జిల్లా అభివృద్ధిని పరుగులు పెట్టించాల్సిన బాధ్యత ఆమెపైనే..
- విద్య, వైద్యం, సాగునీరు, రోడ్లపై దృష్టి సారించాలని కోరుతున్న ప్రజలు

పార్వతీపురం, జూన్12 (ఆంధ్రజ్యోతి): వైసీపీ ప్రభుత్వ పాలనలో జిల్లా అన్నింటా వెనుకబడింది. ఐదేళ్లలో కనీస అభివృద్ధికి నోచుకోలేదు. ఎన్నో సమస్యలతో జిల్లావాసులు సతమతమయ్యారు. జిల్లా పరిధిలో రెండు ఐటీడీఏలు ఉన్నా.. నిధుల లేమితో నామమాత్రంగా మారాయి. దీంతో గిరిజనులకు పూర్తిస్థాయిలో సేవలు అందలేదు. మొత్తంగా వైసీపీ సర్కారు హయాంలో అన్ని వర్గాల వారు తీవ్ర ఇబ్బందులు పడ్డారు. అందుకే ఓటుతో అరాచక పాలనకు ముగింపు పలికారు. చంద్రబాబుపై నమ్మకంతో టీడీపీ, జనసేన, బీజేపీ కూటమికి పట్టం కట్టారు. సాలూరు, పాలకొండ, పార్వతీపురం, కురపాం నియోజకవర్గాల్లో కూటమి అభ్యర్థులకు అఖండ విజయాన్ని అందించారు. కూటమి ప్రభుత్వంలో జిల్లా అన్ని విధాలుగా అభివృద్ధి చెందుతుందని ప్రజలు బలంగా విశ్వసిస్తున్నారు. ఇది గుర్తించిన టీడీపీ అధినేత, ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు జిల్లాకు చెందిన సాలూరు ఎమ్మెల్యే సంధ్యారాణికి మంత్రివర్గంలో స్థానం కల్పించారు. దీంతో సర్వత్రా హర్షాతిరేకాలు వ్యక్తమ వుతున్నాయి. జిల్లాకు మంచి రోజులు వచ్చాయని ప్రజలు భావిస్తున్నారు. ఆమెపైనే ఎన్నో ఆశలు పెట్టుకున్నారు. పార్వతీపురం, సీతంపేట ఐటీడీఏల ద్వారా గిరిజన ప్రాంతాల ప్రజలకు పూర్తిస్థాయిలో సేవలు అందించాలని, అదేవిధంగా జిల్లాలో నెలకొన్న అనేక సమస్యలకు పరిష్కార మార్గం చూపాలని 'మన్యం' వాసులు కోరుతున్నారు. కాగా మంత్రి సంధ్యారాణి దృష్టి సారించాల్సిన ప్రధాన అంశాలు ఇవే..

- జిల్లాలో గిరిజన యువతకు ఉపాధి అవకాశాలు కల్పించడం కోసం గత టీడీపీ ప్రభుత్వ హయాంలో ఏర్పాటు చేసిన వైటీసీ (యూత్ ట్రైనింగ్ సెంటర్) లపై దృష్టి సారించి ఎంతోమంది గిరిజన యువత ఉపాధి, ఉద్యోగావకాశాలు కల్పించాల్సి ఉంది.
- జిల్లాలో వందలాది గిరిజన గ్రామాలకు రోడ్డు, రవాణా సదుపాయాలు కల్పించాల్సి ఉంది. ఇక పట్టణ, పల్లెలతో పాటు జిల్లా పరిధిలోని అంతర్రాష్ట్ర రహదారులను బాగు చేయాల్సి ఉంది.
- సాలూరు, పార్వతీపురం , పాలకొండ నియోజకవర్గాల్లో ట్రాఫిక్ సమస్యను పరిష్కరించాల్సి ఉంది. రోడ్డు విస్తరణ, బైపాస్ పనులను మంత్రి పూర్తి చేయించాల్సి ఉంది.
- గిరిజన గర్భిణుల వసతి గృహాలను గాడిలో పెట్టాల్సి ఉంది.
- జిల్లాలో అనేక గిరిజన గ్రామాలకు పీహెచ్‌సీల నుంచి 24 గంటల పాటూ వైద్య సేవలు అందించాల్సి ఉంది.
- జిల్లా కేంద్ర ఆసుపత్రిలో ప్రత్యేక వైద్య నిపుణులను నియమించాలి. పార్వతీపురం, సీతంపేటలో ఉన్న సూపర్‌స్పెషాలిటీ ఆసుపత్రి భవన నిర్మాణాలను వేగవంతం చేయాలి.
- ఆశ్రమ పాఠశాలల్లో మౌలిక వసతులు కల్పించి గిరిజన విద్యార్థులకు ఉన్నత విద్యను అందించాల్సి ఉంది.
- కురుపాం నియోజకవర్గంలో ఉన్న గిరిజన ఇంజనీరింగ్ కళాశాల పనులను వేగవంతంగా పూర్తి చేయించి గిరిజన ఇంజనీరింగ్ విద్య స్థానికంగా విద్యారులకు అందబాటులోకి తేవాల్సిన బాధ్యత మంత్రిపై ఉంది. వైసీపీ ప్రభుత్వంలో మంజూరైన ప్రభుత్వ వైద్య కళాశాల ఏర్పాటుకు చర్యలు తీసుకోవాల్సి ఉంది.
- సాలూరులో వంద పడకల ఆసుపత్రి పనులు పూర్తి చేయించాలి. కురుపాం సీహెచ్‌సీ, పీహెచ్‌సీలు, సీహెచ్‌సీలను బలోపేతం చేయాలి.
- పాచిపెంట మండలం కొటికిపెంట ఏకలవ్య మోడల్ రెసిడెన్షియల్ పాఠశాల భవన నిర్మాణం త్వరగా పూర్తిచేయాలి. మక్కువ మండలం అనసభద్ర, కురుపాంలో నిర్మించిన ఏకలవ్య పాఠశాలల్లో పెండింగ్ పనులు పూర్తి చేయించి, వసతులను కల్పించాల్సిన బాధ్యత మంత్రి పై ఉంది.
- జైకా నిధులతో వీఆర్‌ఎస్ , పెద్దగెడ్డ, పెదంకలాం ప్రాజెక్టుల ఆధునికీకరణ పనులు పూర్తి చేయాల్సి ఉంది.
- కొమరాడ మండలం పూర్ణపాడు-లాబేసు వంతెన, సీతానగరంపై వంతెన పనులు పూర్తిచేయాలి.

కూటమి శ్రేణుల సంబరాలు

పార్వతీపురంటౌన్, జూన్ 12 : రాష్ట్ర ముఖ్యమంత్రిగా బుధవారం నారా చంద్రబాబు నాయుడు ప్రమాణస్వీకారం చేయడంతో టీడీపీ శ్రేణులు సంబరాలు చేసుకున్నాయి. ముందుగా పట్టణంలోని పాతబస్టాండ్ కూడలిలో ఎన్టీఆర్ విగ్రహానికి టీడీపీ, జనసేన, బీజేపీకి చెందిన నాయకులు, కార్యకర్తలు పూలమాలలు వేసి నివాళి అర్పించారు. అనంతరం బాణసంచా కాల్చారు. డప్పు వాయిద్యాల మధ్య జైజై చంద్రబాబు అంటూ నినాదాలు చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు మజ్జి వెంకటేష్ బి.జయప్రకాష్ నారాయణ, నారాయణ, కె. నారాయణరావు, జి.శివకుమార్, జె.శ్రీదేవి, తదితరులు పాల్గొన్నారు.


పార్వతీపురంలో ఎన్టీఆర్ విగ్రహం వద్ద సంబరాలు జరుపుకుంటున్న కూటమి శ్రేణులు

ఏమవుతుందో?

- నిలిచిన సిఫారసు బదిలీలపై ఉత్కంఠ
- ఉపాధ్యాయుల్లో హాట్‌టాపిక్

సాలూరు రూరల్, జూన్ 12: ఉమ్మడి జిల్లాలో నిలిచిపోయిన సిఫారసు బదిలీలపై ప్రభుత్వ నిర్ణయం ఎలా ఉంటుందోనని సర్వత్రా ఉత్కంఠ నెలకొంది. నేటి నుంచి పాఠశాలలు పునఃప్రారంభమ వుతుండగా.. ఉపాధ్యాయుల్లో ఇప్పుడిదే అంశం హాట్‌టాపిక్‌గా మారింది. గతేడాది జూన్‌లో ఉమ్మడి జిల్లా ప్రాతిపదికగా టీచర్ల బదిలీలు జరి గాయి. మొత్తంగా 2,927 మంది ఉపాధ్యాయులకు స్థాన చలనం జరి గింది. రేషనలైజేషన్, ఉన్నతాధికారులు ఆదేశాల మేరకు ఖాళీలు బ్లాక్ చేయడం వంటి నిర్ణయాలతో విజయనగరం తదితర ప్రాంతాల నుంచి దూర ప్రాంతాలకు ఉపాధ్యాయులు బదిలీ అయ్యారు. వారిలో కొందరు నివాసానికి దగ్గర ప్రాంతాల్లో పోస్టింగ్ వచ్చేలా రాజకీయ నేత ప్రాపకంతో సిఫారసు బదిలీలకు తెరతీశారు. జూన్ అనంతరం విడతల వారీగా కొందరి బదిలీలు జరిగి విధుల్లో చేరారు. చివరి విడతగా ఉమ్మడి జిల్లాలో 21 మంది ఉపాధ్యాయులకు బదిలీలు జరిగినా ఎన్ని కల కోడ్ అడ్డంకిగా మారింది. దీంతో వారికి కేటాయించిన పాఠశాలల్లో చేరలేకపోయారు. ఎన్నికల కోడ్ ముగిసిన తర్వాత ఈ నెల 7న విధుల్లో చేరాలని విద్యాశాఖ అప్పట్లో ఆదేశాలిచ్చింది. అయితే గత నెలలో జరి గిన ఎన్నికల్లో వైసీపీ ప్రభుత్వం ఓటమి చెంది టీడీపీ కూటమి ప్రభు త్వం అధికారంలోకి వచ్చింది. కాగా ఈ నెల 7న చేరాల్సిన ఉపాధ్యా యుల బదిలీలను విద్యాశాఖ నిలిపి వేస్తు ఈ నెల 6న ఉత్తర్వులిచ్చింది. ఈ బదిలీల విషయమై రాజకీయ దుమారం రేగడంతో ఇప్పుడేం జరుగుతుందోనని సర్వత్రా చర్చనీయాంశమవుతోంది.


మూడేళ్లలో.. 23 శాతమే..



- ఇదీ వీఆర్‌ఎస్ ఆధునికీకరణ తీరు
- జైకా నిధులున్నా.. పనులు పూర్తికాని వైనం
- సకాలంలో బిల్లులు మంజూరు చేయని వైసీపీ
- కాలువల నిర్వహణనూ పట్టించుకోలే..
- ఏటా శివారు భూములకు అందని సాగునీరు
- మూడు మండలాల రైతులకు తప్పని ఇబ్బందులు


(మక్కువ)


వెంగళరాయ సాగర్ (వీఆర్‌ఎస్) జలాశయ ఆధుని కీకరణ కలగానే మిగులు తుంది. జైకా నిధులు సుమారు రూ.63 కోట్లతో వీఆర్‌ఎస్ రూపురేఖలు మారు తాయని, కాలువల ద్వారా శివారు భూములకు పూర్తి స్థాయిలో సాగునీరు అందు తుందని ఆశపడిన రైతులకు నిరాశే మిగి లింది. నిధులున్నా.. పనులు జరిపించడంలో వైసీపీ సర్కారు పూర్తిగా విఫలమైంది. దీంతో ఏటా మూడు మండలాల పరిధిలో రైతులకు ఇబ్బందులు తప్పడం లేదు. వరుణ దేవుడిపైనే ఆధారపడి సాగు చేసుకోవాల్సి వస్తోంది.


పిచ్చిమొక్కలతో నిండిన కాలువ

● వాస్తవంగా మక్కువ, సీతానగరం, విజయనగరం జిల్లా బొబ్బిలి మండలాల పరిధిలోని 24,700 ఎకరాలకు వీఆర్‌ఎస్ కుడి, ఎడుమ ప్రధాన కాలువల ద్వారా సాగునీరు అందిం చాల్సి ఉంది. అయితే కాలువల నిర్వహణను వైసీపీ సర్కారు గాలికొదిలేసింది. దీంతో కేవలం 15 వేల ఎకరాల లోపే నీరు చేరుతుంది. శివారు భూములకు పూర్తిస్థాయిలో నీరు చేరడం లేదు. ఏటా ఖరీఫ్ సీజన్‌లో వీఆర్‌ఎస్ నుంచి నీరు విడిచిపెట్టిన సమయంలో రైతులే శ్రమదానంతో కాలువల్లో పూడికలు, వ్యర్థాలను తొలగించుకోవాల్సి వస్తోంది. ఇటీవల ఉపాధి హామీ వేతనదారులతో కొన్ని చోట్ల కాలువల్లో పేరుకు పోయిన తొలగించారు. అయినా ఏ మాత్రం ప్రయో జనం లేకపోవడంతో రైతులకు అవస్థలు తప్పడం లేదు. సుమారు నాలుగు సంవత్సరాల నుంచి కుడి, ఎడమ ప్రధాన కాలువల్లో ఇదే పరిస్థితి నెలకొంది. దీనిపై స్పందించే వారే కరువయ్యారు. తమది రైతు ప్రభుత్వమని చెప్పిన వైసీపీ ప్రతినిధులు ప్రకటనలకే పరిమిత మయ్యారు. దీంతో ఏటా రైతులు పంటలను నష్టపోవాల్సి వస్తోంది.

● జలాశయం చుట్టూ గట్లు, రక్షణ గోడలు నిర్మించాల్సి ఉంది. రెగ్యులేటర్ లీక్‌లు అరికట్టాలి. కాలువల లైనింగ్, తూములు, షట్టర్లు కోతలకు గురైన చోట్ల మరమ్మతులు చేయాల్సి ఉంది. అయితే జైకా నిధులు మంజూరైన మూడేళ్లలో సుమారు రూ. 10 కోట్లు మాత్రమే ఖర్చు చేశారు. 23 శాతం మేర ఆధునికీకరణ పనులు పూర్తయ్యాయి. వాటికి కూడా బిల్లులు మంజూరు కాకపోవడంతో పనులన్నీ మధ్యలో నిలిచిపోయాయి. ఇప్పటికైనా ఉన్నతాధికారులు స్పందించాలని మూడు మండలాల రైతులు కోరుతున్నారు.


వీఆర్‌ఎస్ జలాశయం


కాలువ గట్లు ఇలా..

శివారుకు చేరడం లేదు..

కాలువల్లో పూడికలు, వ్యర్థాలు తొలగించకపోవడంతో కోన, గోపాలపురం, కొయ్యానపేట, తూరు మామిడి తదితర శివారు గ్రామాల్లో భూములకు పూర్తి స్థాయిలో వీఆర్‌ఎస్ నీరందడం లేదు. దీంతో ఏటా ఖరీఫ్‌లో పంటలు నష్ట పోవాల్సి వస్తుంది. ఇప్పటికైనా అధికారులు స్పందించాలి.

- కొల్లి గంగునాయుడు, తురుమామిడి, మక్కువ మండలం

పూర్తిస్థాయిలో అందిస్తాం

జైకా నిధులతో వీఆర్‌ఎస్ ప్రాజెక్టు ఆధునికీకరణ చేపట్టాం. సకాలంలో బిల్లులు మంజూరు కాకపోవడంతో పనులు మధ్యలోనే నిలిచిపోయాయి. ఇందుకు ప్రత్యామ్నాయ మార్గం చూస్తాం. పనులు పునఃప్రారంభ మయ్యేలా చర్యలు తీసుకుంటాం. ఈ ఖరీఫ్ నాటికి వీఆర్‌ఎస్ పరిధిలో రైతుల భూములకు పూర్తిస్థాయిలో సాగునీరు అందిస్తాం.

- రాజశేఖర్, ఏఈ, వీఆర్‌ఎస్

287 గ్రామాల్లో దోమల మందు పిచికారీ

● జిల్లా మలేరియా అధికారి జగన్‌మోహన్‌రావు

పార్వతీపురంటౌన్: మలేరియా ప్రభావిత గ్రామాల్లో ఇప్పటికే మొదటి విడత దోమల మందు పిచికారీ కొనసాగుతోందని, ఇప్పటి వరకు 287 గ్రామాల్లో పూర్తి కావచ్చిందని జిల్లా మలేరియా అధికారి టి.జగన్ మోహన్‌రావు తెలిపారు. బుధవారం పార్వతీపురం కార్యాలయంలో విలేకరులతో మాట్లాడుతూ పాఠశాలలు పునః ప్రారంభం అవుతుండడంతో వసతి గృహాల్లో దోమల నివారణకు సంబంధించి స్ప్రేయింగ్ పూర్తి చేసినట్లు తెలిపారు. వసతి గృహాల విద్యార్థులు జ్వరాలు, వ్యాధుల బారిన పడకుండా ముందు చర్యల్లో భాగంగా ఏసీఎం దోమల నివారణ మందు పిచికారీ చేసినట్లు చెప్పారు. గ్రామాల నుంచి వసతి గృహాలకు వెళ్లే విద్యార్థుల ఆరోగ్యంపై వైద్య సిబ్బంది ప్రత్యేక శ్రద్ధ వహించాలని కోరారు.

ఏరియా ఆసుపత్రిలో మాక్‌డ్రిల్



ఏరియా ఆసుపత్రిలో మాక్‌డ్రిల్ నిర్వహిస్తున్న అగ్నిమాపకశాఖ సిబ్బంది

పాలకొండ: పాలకొండ ఏరియా ఆసుపత్రిలో అగ్నిమాపకశాఖ సిబ్బంది బుధవారం మాక్ డ్రిల్ నిర్వహించారు. ఈ సందర్భంగా అగ్నిమాపక అధికారి జామి సర్వేశ్వరరావు అగ్ని ప్రమాదాలు జరిగినప్పుడు తీసుకోవాల్సిన జాగ్రత్తలను వివరించారు. కార్యక్రమంలో ఆసుపత్రి మెడికల్ సూపరింటెండెంట్ నాగభూషణరావు, ఆసుపత్రి ఆర్ఎంవో చిరంజీవి, డాక్టర్ రవీంద్ర, డాక్టర్ నాగశివజ్యోతి, నర్సింగ్, భద్రత, పారిశుధ్యసిబ్బంది పాల్గొన్నారు.

వీరబ్రహ్మేంద్రస్వామి ఆలయ వార్షికోత్సవం

గరుగుబిల్లి: మండలంలోని రావివలసలో వీరబ్రహ్మేంద్రస్వామి ఆలయ ప్రథమ వార్షికోత్సవం బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ ఆధ్వర్యంలో ప్రత్యేకపూజలు, రుగడ విశ్వనాథం, బుక్కూరు గణేష్, కొండూరు సోమేశ్వరరావు, రుగడ సురేష్, తదితరుల ఆధ్వర్యంలో కార్య క్రమాలు జరిగాయి. వెయ్యి మందికి అన్నసమారాధన నిర్వహించారు. కార్యక్రమంలో గుంట్రెడ్డి సత్యనారాయణ, గుంట్రెడ్డి సురేష్‌కుమార్, గుంట్రెడ్డి రాంబాబు పాల్గొన్నారు.

పీహెచ్‌సీలో ఎన్‌హెచ్‌ఎస్‌ఆర్‌సీ బృందం పరిశీలన



ఎన్‌హెచ్‌ఎస్‌ఆర్‌సీ బృందానికి స్వాగతం పలుకుతున్న అధికారులు

బలిజిపేట: బలిజిపేట పీహెచ్‌సీలో మంగళవారం న్యూఢిల్లీ నుంచి వచ్చిన ఎన్‌హెచ్‌ఎస్‌ఆర్‌సీ బృందం డాక్టర్లు బాలుమోట్, హిమిక కాండాల్ రికార్డులు పరిశీలించింది. ఇక్కడ వైద్య సేవలు ప్రజలకు ఏ విధంగా అందుతున్నాయోనని సభ్యులు ఆరాతీశారు. పీహెచ్‌సీలో నాణ్యతప్రమాణాల స్థాయిని నిర్ధారించడానికి రికార్డులను పరిశీలించడంతోపాటు ల్యాబ్ పరీక్షలు, వైద్య సేవలపై ఆరాతీశారు. కార్యక్రమంలో పీహెచ్‌సీ వైద్యాధికారులు క్రాంతి కిరణ్మయి, మాధురి, సిబ్బంది కర్ణ, నాగేందర్, శాంతి, రఘు, శ్యామ్, శంకరరావు పాల్గొన్నారు.

పాఠశాలలకు చేరిన సామగ్రి

గరుగుబిల్లి: సామగ్రి పంపిణీలో అవకతవకలకు పాల్పడితే చర్యలు తప్పవని ఎంఈవో కె.కొండలరావు తెలిపారు. బుధవారం మండలంలోని ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు అవసరమైన కిట్లు, సామగ్రిని చేరవేశారు. ఈ సందర్భంగా ఎంఈవో కె.కొండలరావు మాట్లాడుతూ గురువారం నుంచి పాఠశాలలు పునః ప్రారంభం కానుండడంతో విద్యార్థులకు అవసరమైన పాఠ్య,నోట్ పుస్తకాలు, బ్యాగ్‌లు, సాక్సులు, బెల్టులు, బూట్లు ప్రత్యేక వాహనంలో పాఠశాలలకు చేరవేసినట్లు తెలిపారు. నిబంధనల మేరకు విద్యార్థులకు పాఠశాలల ప్రధానోపాధ్యాయులు అందించాలని సూచించారు. విద్యార్థులకు సంబంధించి యూనిఫారాలు రావాల్సి ఉందన్నారు. కార్యక్రమంలో ఎంఈవో ఎన్.నాగభూషణరావు, సీఆర్పీలు బి.రామకృష్ణ, వై.యశోద, శంకరరావు, రాంబాబు, ఎమ్మార్సీ సిబ్బంది రమణమ్మ, వి.శారద పాల్గొన్నారు.

విద్యార్థులకు కిట్ల పంపిణీ

పార్వతీపురం టౌన్: ప్రభుత్వ పాఠశాలల్లో విద్యనభ్యసిస్తున్న విద్యార్థులకు కిట్లను ఎంఈవో-1 సామల సింహాచలం తన కార్యాలయంలో బుధవారం ప్రారంభించారు. ఈ సందర్భం గా ఆయన మాట్లాడుతూ మండలం, మునిసిపాలిటీ పరిధిలో గల ప్రాథమిక, ఉన్నత పాఠశాలలకు గురువారం నుంచి పూర్తిస్థాయిలో కిట్లు ఇస్తామని చెప్పారు. ఎంఈవో-2 ప్రసాదరావు పర్యవేక్షణలో పాఠ్య, నోట్ పుస్తకాలు, బ్యాగులు తదితర కిట్లు సీఆర్ఎంటీలు, పీటీఐల ద్వారా ఆయా పాఠశాలలకు చేరుస్తారని, ఇంకా యూనిఫారాలు రాలేదని, త్వరలో వాటిని పంపిణీచేస్తామని తెలిపారు.

యూనిఫారం అందేలా చర్యలు తీసుకోండి

సీతానగరం: ప్రతివిద్యార్థికి కిట్టు అందజేయాలని డీఈవో డి.పగడాలమ్మ తెలిపారు. స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మెటీరియల్‌ను పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ, ఒకటి నుంచి పదో తరగతి వరకు ప్రతి విద్యార్థికి కిట్లు, యూనిఫారాలు అందేలా చర్యలు తీసుకోవాలని కోరారు. కార్యక్రమంలో ఎంఈవోలు జి.సూరిదేముడు, ఎం.వెంకటరమణతో పాటు ఉపాధ్యాయులు, ఎమ్మార్పీలు పాల్గొన్నారు.

రేపు విద్యుత్ సరఫరా నిలిపివేత

భామిని: మండలంలోని గురండి ఫీడర్‌లో మరమ్మతులు, జంగిల్ క్లియరెన్స్ కోసం బత్తిలి ఫీడర్‌లో శుక్రవారం ఉదయం ఎనిమిది గంటల నుంచి ఒంటి గంట వరకు విద్యుత్ సరఫరా నిలిపివేయనున్నట్లు ట్రాన్స్‌కో ఏఈ శ్రీనివాసరావు బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. కాట్రగడ, బత్తిలి, మనుమకొండ తదితర గ్రామాలకు విద్యుత్ సరఫరాకు అంతరాయం కలుగుతుందని, ఈ మేరకు వినియోగదారులు సహకరించాలని కోరారు.

జాబ్‌మేళాలో 75 మంది ఎంపిక

గుమ్మలక్ష్మీపురం: భద్రగిరి ఆర్ఐటీఐలో ఎల్అండ్‌టీకంపెనీలో ఉద్యోగావకాశాలకు బుధవారం నిర్వహించిన జాబ్‌మేళాకు వంద మంది విద్యార్థులు హాజరు కాగా 75 మందిని ఎంపికచేసినట్టు ప్రిన్సిపాల్ సీహెచ్ సునీల్‌కుమార్ తెలిపారు. ఐటీఐ పాసైన పదిమంది, ఇంటర్ పాసైన నలుగురు, ఐటీఐ రెండో సంవత్సరం చదువుతున్న 61మంది విద్యార్థులను ఎంపికచేసినట్లు పేర్కొన్నారు. ఆగస్టుతో ఐటీఐ చదువు పూర్తయిన తర్వాత సెప్టెంబర్ 18 నుంచి కంపెనీల్లో ఉద్యోగాలకు జాయినింగ్ అవుతారని ప్రిన్సిపాల్ తెలిపారు. జాయినింగ్ ఆర్డర్స్ ఇవ్వనున్నట్లు పేర్కొన్నారు.

ధర్మకర్తల మండలి సభ్యుల రాజీనామా

గరుగుబిల్లి: తోటపలి వేంకటేశ్వర స్వామి, కోదండ రామ స్వామి దేవస్థానానికి సంబంధించిన ధర్మకర్తల మండలి సభ్యులు బుధవారం రాజీనామాలు చేశారు. గతంలో వైసీపీ ప్రభుత్వ హయాంలో కురుపాం నియోజకవర్గంలోని వివిధ మండలాలకు చెందిన వారిని సభ్యులుగా నియమించారు. ప్రస్తుతం తెలుగుదేశం ప్రభుత్వం అధికారంలోకి రావడంతో చైర్మన్ మర్రాపు సత్యనారాయణతో పాటు పలువురు సభ్యులు ఆలయ ఈవో వీవీ సూర్యనారాయణకు రాజీనామా పత్రాలను అందించారు. ఈ సందర్భంగా ఈవో మాట్లాడుతూ గత ప్రభుత్వంలో నియమితులైన వారిని రాజీనామాలు చేయాలని ఉన్నతాధికారులు ఆదేశాలు జారీ చేశారని తెలిపారు. ఈ మేరకు అవసరమైన చర్యలు చేపట్టనున్నామని చెప్పారు.

29 కిలోల గంజాయి సీజ్

ఒడిశా

రాయగడ: గంజాయి తరలిస్తున్న ఆటోను గుడారి పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. ఈ మేరకు రాయగడ పోలీసు కార్యాలయం వర్గాలు బుధవారం సాయంత్రం ఒక ప్రకటన జారీచేసింది. గజపతి జిల్లా ఆర్.ఉదయగిరి పోలీసుస్టేషన్ పరిధిలోని రాజ్‌పుర్ గ్రామానికి చెందిన జోన్స్‌బరా ఆటోలో 29.800 కిలో గ్రాముల గంజాయిని తరలిస్తున్నట్లు గుడారి పోలీసులకు సమాచారం అందింది. దీంతో గుడారి ఎస్ఐ రాజేశ్వర్‌సబర్ సిబ్బందితో కాపు కాసి గంజాయి తరలిస్తున్న బరాను అదుపులోకి తీసుకున్నారు. పాలిథిన్ సంచిలో ఉన్న 29.800 గంజాయితో పాటు ఆటో, ఫోన్ సీజ్ చేశారు. నిందితుడిపై కేసు నమోదు చేశారు.



మక్కువ: కేక్‌కట్ చేస్తున్న టీడీపీ నాయకులు



గరుగుబిల్లి: సాంబన్నవలసలో కేక్ కట్ చేస్తున్న గ్రామస్థులు



పార్వతీపురంటౌన్: విఘ్నేశ్వరాలయంలో మొక్కులు చెల్లించుకుంటున్న జనసేన నాయకులు

టీడీపీ శ్రేణుల సంబరాలు

● ప్రమాణ స్వీకారోత్సవంతో సందడి
● జిల్లా వ్యాప్తంగా కూటమి నాయకులు తిలకించేందుకు ప్రత్యేక ఏర్పాట్లు



పాచిపెంట: మిర్తివలసలో ప్రమాణస్వీకారాన్ని టీవీలో చూస్తున్న మహిళలు

టీడీపీ అధినేత చంద్రబాబునాయుడు సీఎంగా బుధవారం ప్రమాణ స్వీకారం చేయడంతో సందడి నెలకొంది. జిల్లాలో టీడీపీ, బీజేపీ, జనసేన నాయకులు సంబరాలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయంలో ప్రత్యేక పూజలు చేశారు. ఈకార్యక్రమం తిలకించేందుకు ప్రత్యేకంగా స్కీన్లు, పెద్ద టీవీలు ఏర్పాటుచేశారు. సాలూరు ఎమ్మెల్యే గుమ్మడి సంధ్యారాణికి క్యాబినెట్‌లో చోటు లభించడంతో ఆ నియోజకవర్గంలోని సాలూరు, పాచిపెంట, మక్కువ, మెంటాడ మండలాల నాయకులు పెద్దసంఖ్యలో అమరావతి తరలివెళ్లారు. కాగా జిల్లాలోని పలు ప్రభుత్వకార్యాలయాలను విద్యుత్ దీపాలతో అలంకరించారు.

●**పార్వతీపురంటౌన్:** జనసేన అధినేత పవన్ కల్యాణ్‌మంత్రిగా ప్రమాణస్వీకారం చేయడంతో ఆ పార్టీ నాయకుడు చందక అనిల్‌కుమార్ ఆధ్వర్యంలో పట్టణంలోని ప్రధాన రహదారిలో గల వినాయకుని ఆలయం వద్ద 101 కొబ్బరికాయలు కొట్టి మొక్కులు చెల్లించుకున్నారు. కార్యక్రమంలో జనసేనతో పాటు టీడీపీ నాయకులు బి.సీతారాం, బి.జయప్రకాష్, ఎం. వెంకటేష్, కె. ప్రభాకరరావు పాల్గొన్నారు.



గరుగుబిల్లి: సంధ్యారాణిని అభినందిస్తున్న మండల నాయకులు

●**పాచిపెంట:** పాచిపెంటలో టీడీపీ మండలాధ్యక్షుడు పిన్నింటి ప్రసాదబాబు ఏర్పాటు చేసిన స్క్రీన్ ద్వారా గ్రామస్థులు తిలకించారు. మిర్తివలసలో సర్పంచ్ కొత్తల సత్యవతి పెద్ద టీవీని ఏర్పాటు చేయించారు. కార్యక్రమంలో టీడీపీ మండల ఉపాధ్యక్షులు కొత్తల పోలినాయుడు పాల్గొన్నారు.

● **గరుగుబిల్లి:** స్థానిక మండల పరిషత్, తహసీల్దార్ కార్యాలయంలో పి.సూర్యనారాయణ, కె.జయలు ప్రమాణ స్వీకారం వీక్షించేందుకు ఏర్పాటు చేశారు. కార్యక్రమంలో మండల పంచాయతీ విస్తరణాధికారి ఎల్.గోపాలరావు, ఎంఈవో ఎన్.నాగభూషణరావు, మండల పరిషత్ కార్యాలయ ఏవో ఎన్.అర్జునరావు, ఉపాధి ఏపీవో గౌరీనాథ్, కార్యాలయ సిబ్బంది జి.కృష్ణ ప్రసాద్, ప్రవీణ్ పాల్గొన్నారు. కాగా సాంబన్నవలసలో టీడీపీ యువజన ప్రతినిధి అక్కేన నారాయణరావు ఆధ్వర్యంలో గ్రామస్థుల నడుమ కేక్‌ను కట్ చేసి సంబరాలు చేసుకున్నారు. కాగా అమరావతిలో జరిగిన కార్యక్రమానికి టీడీపీ మండలాధ్యక్షుడు అక్కేన మధుసూదనరావు, రావివలస ఎంపీటీసీ సభ్యులు కోట భరత్‌కుమార్, అరకుపార్లమెంట్ ప్రతినిధులు ముదిలిబాబు విజయ వాంకుశం, అంబటి రాంబాబు, ఆర్నిపల్లి గంగాధర్‌నాయుడు, అంబటి రామకృష్ణ, రాష్ట్ర బీసీ సెల్ కార్యదర్శి మర్రాపు పురుషోత్తంనాయుడు తరలివెళ్లారు. వీరంతా మంత్రి సంధ్యారాణిని కలిసి అభినందించారు.

● **సాలూరు:** నియోజకవర్గంలో పలుచోట్ల మంత్రిగా గుమ్మిడి సంధ్యారాణి ప్రమాణస్వీకరణ కార్యక్రమాన్ని తిలకించేందుకు ప్రత్యేక ఏర్పాట్లు చేశారు. సాలూరు మునిసిపల్ కార్యాలయంతో పాటు పలు చోట్ల ఏర్పాటు చేసిన స్క్రీన్ల వద్ద తిలకించేందుకు పెద్ద సంఖ్యలో తరలివచ్చారు.

● **సాలూరు రూరల్:** మంత్రిగా ప్రమాణస్వీకారం చేసిన సంధ్యారాణికి టీడీపీ సాలూరు మండలాధ్యక్షుడు ఆముదాల పరమేశు, నేతలు కరిబుగత భాస్కరరావు, చోడవరపు గణపతి, దామోదల కృష్ణ,కొనిసి చిన్ని,పప్పల మోహనరావు తదితరులకు శుభాకాంక్షలు తెలిపారు. కాగా సంధ్యారాణి ప్రమాణ స్వీకారం తిలకించేందుకు సాలూరు నుంచి అమరావతి పెద్దసంఖ్యలో తరలివెళ్లారు.

●**మక్కువ:** సాలూరు నియోజకవర్గకూటమి ఎమ్మెల్యే గుమ్మిడి సంధ్యారాణికి మంత్రివర్గంలో చోటు దక్కడంతో టీడీపీ నాయకులు మావుడి ప్రసాదరావు ఆధ్వర్యంలో విజయోత్సవ వేడుకలు నిర్వహించారు. బాణాసంచా కాల్పులు,నృత్యాలతో శ్రేణులు కేరింతల మధ్య కేక్‌కట్‌చేసి సంబరాలు చేశారు.



సాలూరు: మునిసిపల్ కార్యాలయంలో..



సాలురు: పాచిపెంటలో స్క్రీన్‌పై తిలకిస్తున్న గ్రామస్థులు



సాలూరు రూరల్: కూర్మరాజుపేటలో ప్రత్యక్ష ప్రసారం వీక్షిస్తున్న గ్రామస్థులు

రోడ్లు లేవు.. తాగు నీరు లేదు

● ఎనిమిది మంది ఎమ్మెల్యేలకు ప్రాతినిథ్యం వహించిన వైనం ● ఇదీ నాగూరు పంచాయతీలో పరిస్థితి

(గరుగుబిల్లి)

నాగూరు పంచాయతీలో సమస్యలు తిష్టవేశాయి. ప్రధానంగా రోడ్లు లేవు. తాగు నీటికి ఇబ్బందులు తప్పడంలేదు. గతంలో నియోజకవర్గ కేంద్రంగా ఎనిమిదిసార్లు ప్రాతినిథ్యం వహించిన నాగూరులో అడుగడుగడునా సమస్యలు నెలకొన్నాయి. 1972 నుంచి 2004 వరకు నియోజకవర్గంగా గుర్తింపు పొందింది. 2009లో పునర్విభజన నేపథ్యంలో కురుపాం నియోజక వర్గంలో కలిసిపోయింది. 32 సంవత్సరాల పాటు నియోజకవర్గంగా ఉన్నా ఇక్కడ ఎటువంటి అభివృద్ధికి నోచుకోలేదు. పంచాయతీలో అడుగడుగునా సమస్యలు దర్శనమిస్తున్నాయి. నాగూరు నుంచి మాజీ మంత్రి శత్రుచర్ల విజయరామరాజు నాలుగుసార్లు, ఆయన సోదరుడు శత్రుచర్ల చంద్రశేఖరరాజు, నిమ్మక జయరాజు, కోలక లక్ష్మణమూర్తి ఒక్కో పర్యాయం ఎమ్మెల్యేగా గెలు పొందారు. తొలిసారి 1972లో వైరిచర్ల చంద్రచూడామణిదేవ్ ఎన్నికయ్యారు. రాష్ట్రస్థాయిలో పలువురికి రాజకీయంగా నాగూరు గుర్తింపునిచ్చినా, అభివృద్ధికి నోచుకోని పరిస్థితి నెలకొంది. ప్రధానంగా రహదారికి ఆనుకొని కాలువలు ఏర్పాటుకు నోచుకోలేదు. పంచాయతీ పరిధిలో మూడు వేలకు పైగా జనాభా ఉన్నా కనీస మౌలిక వసతులు కొరవడ్డాయి. రహదారులతోపాటు తాగు నీటితో పాటు వివిధ సమస్యలు నిత్యం వేధిస్తున్నాయి. శాశ్వత పంచాయతీ భవనం లేని దుస్థితి ఏర్పడింది. వైసీపీ ప్రభుత్వ హయాంలో సచివాలయాల నిర్మాణానికి సిద్ధమైనా అసంపూర్తిగానే దర్శనమిస్తున్నాయి.



అభివృద్ధికి దూరంగా ఉన్న నాగూరు



అర్ధాంతరంగా నిలిచిపోయిన గ్రామ సచివాలయ భవనం

మౌలిక వసతులపై దృష్టి సారిస్తాం..



నాగూరు నియోజకవర్గంగా గతంలో ఉన్న సమస్యలే ఇప్పటికీ వేధిస్తున్నాయి. పంచాయతీ నిధులతో అవసరమైనవివిధ నిర్మాణాలు చేపట్టాం. ప్రధానంగా తాగునీటి సమస్య ఉంది. కొంతమేర మౌలిక వసతులు కల్పనకు చర్యలు చేపట్టాల్సి ఉంది. ప్రభుత్వం మారినందున నాగూరు రూపురేఖలు మారుస్తాం. పూర్తిస్థాయిలో మౌలిక వసతులపై దృష్టి సారిస్తాం. వైసీపీ ప్రభుత్వ హయాంలో అభివృద్ధి చేయని పరిస్థితి ఉంది.

-అక్కేన మధుసూదనరావు, మాజీ సర్పంచ్, నాగూరు

టీడీపీ ప్రభుత్వ హయాంలోనే నిధులు..



తెలుగుదేశం ప్రభుత్వ హయాంలోనే నాగూరు అభివృద్ధికి కొంతమేర నిధులు మంజూరు చేయించాం. అసెంబ్లీగా ఉన్నా అనుకున్న మేర అభివృద్ధి కాలేదు. యువతకు ఉపాధి అవకాశాలతో పాటు ప్రభుత్వ జూనియర్ కళాశాల లేని పరిస్థితి ఉంది. చిన్నపాటి పరిశ్రమలకు అనుకూలంగా ఉన్నా మంజూరు చేయలేదు. వైసీపీ హయాంలో హామీలే తప్ప అభివృద్ధి జాడ లేదు. నూతన ప్రభుత్వ హయాంలో అభివృద్ధికి అవకాశం ఉంది.

-అక్కేన జగదీశ్వరి, జడ్పీటీసీ మాజీ సభ్యురాలు, నాగూరు

వ్యాధులు ప్రబలకుండా చర్యలు

● గరుగుబిల్లి మండల పంచాయతీ విస్తరణాధికారి గోపాలరావు

గరుగుబిల్లి: పంచాయతీల పరిధిలో అంటువ్యాధులు ప్రబలకుండా అవసరమైన చర్యలు చేపడుతున్నామని పంచాయతీ విస్తరణాధికారి ఎల్.గోపాలరావు అన్నారు. బుధవారం ఉల్లిభద్ర తదితర గ్రామాల్లో మురుగు నిల్వలు తొలగించడంతో పాటు తాగునీటి వనరుల ప్రాంతాల్లో క్లోరినేషన్ చర్యలు చేపట్టారు. కలుషిత నీరు కారణంగా వ్యాధులు వ్యాపించే పరిస్థితి ఉందని, బోరుబావులు, నేలబావులతో పాటు రక్షిత పథకాల ప్రాంతాల్లో అవసరమైన నిర్వహణ చర్యలు చేపట్టాలని సూచించారు. మురుగు కాలువల్లో వ్యర్థాలను ఎప్పటికప్పుడు తొలగించి దూర ప్రాంతాలకు తరలించాలని సూచించారు. కార్యక్రమంలో కార్యదర్శి కోటేశ్వరరావు పాల్గొన్నారు.



ఉల్లిభద్రలో నేలబావి వద్ద చేపట్టిన క్లోరినేషన్ పనులు పరిశీలిస్తున్న అధికారులు

వాహనాలకు అన్ని పత్రాలు ఉండాలి

● పాలకొండ ఎస్ఐ ప్రశాంత్‌కుమార్

పాలకొండ: ద్విచక్రవాహనాలకు సంబంధించిన అన్ని పత్రాలు తప్పనిసరిగా ఉండాలని, లేకపోతే సీజ్ చేయక తప్పదని ఎస్ఐ ప్రశాంత్ కుమార్ స్పష్టం చేశారు. పట్టణంలో ద్విచక్ర వాహనాలను బుధవారం తనిఖీచేశారు. ద్విచక్ర వాహనదారులు హెల్మెట్ తప్పనిసరిగా ధరించాలన్నారు. ట్రిపుల్ డ్రైవింగ్ నేరమని, మైనర్లకు వాహనాలు ఇవ్వవద్దని తల్లిదండ్రులకు సూచించారు. ఈ సందర్భంగా సరైన పత్రాలు లేని వాహన యజమానులకు అపరాధ రుసుం విధించారు. ఈ తనిఖీలలో పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.



వాహనం తనిఖీ చేస్తున్న ప్రశాంత్ కుమార్



సభా వేదిక వద్ద కోలాహలం





వేదిక ముందు నందమూరి, నారా కుటుంబ సభ్యులతో హీరో రామ్‌చరణ్

చంద్రబాబు అనే నేను..

ప్రభంజనమై మేమూ..

కేసరపల్లిలో ఘనంగా టీడీపీ కూటమి మహా పట్టాభిషేకం

ప్రజాతీర్పునకు పట్టాభిషేకమైంది. జనం ప్రభంజనమై పండుగలా కదిలింది. అభిమాన కోలాహలం నడుమ కేసరపల్లి జయకేతనమై ఎగరగా, గన్నవరం జనవరమై జేజేలు పలికింది. 'నారా చంద్రబాబు నాయుడు అను నేను..' అనే మాటతో అభిమాన సంబరాలు అంబరాన్నంటాయి. కేసరపల్లిలో బుధవారం ఉదయం జరిగిన టీడీపీ కూటమి ప్రమాణస్వీకార మహోత్సవానికి అతిరథ మహారథులు హాజరయ్యారు. ప్రధానమంత్రి నరేంద్రమోదీ, సినీ ప్రముఖులు రజనీకాంత్, చిరంజీవి ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు. - విజయవాడ, ఆంధ్రజ్యోతి

బస్సెక్కిన అభిమానం









చంద్రబాబు ప్రమాణస్వీకారం చేస్తుండగా నందమూరి రామకృష్ణ భావోద్వేగం, బాలకృష్ణ, భువనేశ్వరి అనురాగం, సభావేదిక వద్ద నాగలితో ఓ రైతు



వేదికపై బాలకృష్ణ, రజనీకాంత్ దంపతులు, చిరంజీవి



జనసేన, టీడీపీ, బీజేపీ స్టిక్కరింగ్ స్కూటర్లపై వినూత్నంగా..

అక్కడ ప్రమాణం.. ఇక్కడ వీక్షణం

- చంద్రబాబు ప్రమాణస్వీకారాన్ని తిలకించిన ప్రజలు
- ఎల్‌ఈడీ స్క్రీన్‌లు ఏర్పాటు చేసిన టీడీపీ నాయకులు
- కేరింతలు కొడుతూ, సంబరాలు చేసుకున్న పార్టీ శ్రేణులు



జామిలో బిగ్‌స్క్రీన్‌పై తిలకిస్తున్న ప్రజలు



రాజాం: కార్యక్రమాన్ని తిలకిస్తున్న మహిళలు



గంట్యాడలో బాణసంచా పేల్చుతున్న దృశ్యం



రామభద్రపురంలో..



మంత్రిని కలిసిన జామి టీడీపీ మండల పార్టీ అధ్యక్షుడు

విజయనగరం (ఆంధ్రజ్యోతి): చంద్రబాబు, మంత్రి వర్గ సహచరుల ప్రమాణస్వీకారాన్ని జిల్లా ప్రజలు ఉత్సాహంగా వీక్షించారు. టీవీలు, సెల్‌ఫోన్లతో పాటు బిగ్‌స్క్రీన్‌లపై తిలకించి సందడి చేశారు. అధికారులు కూడా ఎల్‌ఈడీ స్క్రీన్లు ఏర్పాటు చేశారు. ప్రమాణ స్వీకార కార్యక్రమాన్ని ఉదయం 10 గంటల నుంచి నిర్వహించారు. కలెక్టరేట్‌తో పాటు విజయనగరంలోని ఎన్‌సీఎస్ థియేటర్, ఆనందగజపతిరాజు కళాక్షేత్రం తదితర ప్రాంతాల్లో భారీ స్క్రీన్లు ఏర్పాటు చేశారు. చంద్రబాబు, పవన్‌కల్యాణ్ ప్రమాణస్వీకారం చేస్తున్నప్పుడు ఈలలు, కేకలతో కేరింతలు కొట్టారు. ఉమ్మడి జిల్లా పరిధిలో గుమ్మిడి సంధ్యారాణి, కొండపల్లి శ్రీనివాస్‌లు మంత్రులుగా ప్రమాణస్వీకారం చేశారు. ● **జామి:** కూటమి ప్రభుత్వ ప్రమాణాస్వీకార కార్యక్రమం చూసేందుకు జామి మండలంలో బిగ్‌స్క్రీన్ టీడీపీ నేతలు ఏర్పాటు చేయించారు. ● **రాజాం:** టీడీపీ ప్రమాణ సీకార కార్యక్రమాన్ని పురపాలక సంఘం పరిధిలోని మహిళా సంఘాల సభ్యులు తిలకించారు. పురపాలక సంఘం కమీషనర్ రామప్పలనాయుడు ఆదేశాలతో పురపాలక సంఘం పరిధిలోని మహిళా సంఘాల ప్రతినిధులు, సభ్యులు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు. ● **జామి:** కూటమి ప్రభుత్వంలో మంత్రిగా ప్రమాణాస్వీకారం చేసిన గజపతినగరం ఎమ్మెల్యే కొండపల్లి శ్రీనివాస్‌ను టీడీపీ మండల పార్టీ అధ్యక్షుడు స్వామినాయుడు ఆధ్వర్యంలో పలువురు నాయకులు, కార్యకర్తలు కలిసి అభినందనలు తెలిపారు. ● **శృంగవరపుకోట:** మంత్రిగా ప్రమాణస్వీకారంచేసిన ఎమ్మెల్యే కొండపల్లి శ్రీనువాస్‌కు శృంగవరపుకోట జనసేన నాయకుడు ఒబ్బిన సన్యాసినాయుడు తదితరులు అభినందనలు తెలిపారు. ● **గజపతినగరం:** కొండపల్లి శ్రీనివాస్‌కు నియోజకవర్గా నికి చెందిన మూడు పార్టీల శ్రేణులు శుభాకాంక్షలు తెలిపారు. జనసేన పార్టీ పీఏసీ సభ్యురాలు పడాల అరుణ, నియోజకవర్గ ఇన్‌చార్జి మర్రాపు సురేష్ విజయవాడలో మంత్రికి శాలువ కప్పి సత్కరించారు. ప్రమాణ స్వీకారాన్ని గజపతినగరంలో లక్ష్మీ నారాయణ ఫంక్షన్ హాల్‌లో ప్రత్యేక స్క్రీన్‌పై చూశారు. ● **గంట్యాడ:** ఎమ్మెల్యే కొండపల్లి శ్రీనివాస్‌కు మంత్రి పదవి రావడంతో ఆయన స్వగ్రామం గంట్యాడలో స్థానికులు సంబరాలు చేసుకున్నారు. ఎల్లమాంబ ఆలయం వద్ద గ్రామానికి చెందిన సీర ఈశ్వరరావు 101 కొబ్బరికాయలు కొట్టి మొక్కులు తీర్చుకున్నారు. శ్రీనివాస్ స్వగృహం వద్ద బాణసంచా కాల్చారు. **రామభద్రపురం:** బూసాయవలసలోని ప్రైవే టు ఫంక్షన్ హాలులో భారీ ఎల్‌ఈడీ స్క్రీన్‌ను ఎంపీడీవో ఈశ్వరమ్మ ఆధ్వ ర్యంలో ఏర్పాటు చేశారు. అన్నిశాఖల అధికారులతో పాటు ప్రజలు అధిక సంఖ్యలో తరలివచ్చి తిలకించారు. ఎంఈవో తిరుమలప్రసాద్, ఈవోపీ ఆర్డీ వెంకట రమణ, సీనియర్ అసిస్టెంట్ చొక్కాపు శ్రీరాములునాయుడు తదితరులు పాల్గొన్నారు. ● **శృంగవరపుకోట:** శృంగవరపుకోట శ్రీధారగంగమ్మ కల్యా ణ మండపంలో బుధవారం నారా చంద్రబాబునాయుడు ముఖ్య మంత్రిగా చేసిన ప్రమాణ స్వీకారాన్ని ప్రజలు తిలకించారు. దీన్ని చూసేందుకు పెద్ద స్క్రీన్‌ను ఏర్పాటు చేశారు. ● **బొబ్బిలి:** రాష్ట్ర ముఖ్యమంత్రిగా నారా చంద్రబాబునాయుడు ప్రమాణ స్వీకారం చేసిన సమయంలో బొబ్బిలి కోటలో తెలుగు మహిళలు బుధవారం పెద్ద ఎత్తున సంబరాలు జరుపుకున్నారు. మున్సిపల్ టీడీపీ ఫ్లోర్‌లీడర్, ఆరో వార్డు కౌన్సిలరు గెంబలి శ్రీనివాసరావు, టీడీపీ కౌన్సిలర్లు, తెలుగు మహిళా నాయకురాళ్లు వెలగాడ హైమావతి, కింతలి శ్రీదేవి, బీసపు పార్వతి, కళ్యంపూడి లక్ష్మి, గోనా మానస తదితరుల ఆధ్వర్యంలో కేక్ కట్ చేశారు.



బొబ్బిలి కోట వద్ద..



ఎస్.కోటలో..



ప్రమాణ స్వీకారానికి ప్రతిభ, గ్రీష్మా

రాజాం: చంద్రబాబునాయుడు ముఖ్య మంత్రిగా ప్రమాణ స్వీకార కార్యక్రమానికి బుధవా రం మాజీ స్పీకర్ కావలి ప్రతిభా భారతి, కావలి గ్రీష్మా హాజరయ్యారు. చంద్రబాబు వారిద్దరినీ స్వయంగా ఆహ్వానించడంతో కలిసి హాజరయ్యారు.

రోడ్డు ప్రమాదంలో యువకుడి మృతి

సీతంపేట: మండలంలోని మల్లి గ్రామానికి చెందిన బిడ్డిక దినేష్(19) గ్రామంలో సప్లయర్స్ షాపు నిర్వహిస్తున్నాడు. ఈ క్రమంలో మంగళవారం మధ్యాహ్నం పనిలో భాగంగా వ్యాన్‌పై సప్లయర్స్ సామగ్రితో పాటు వెళ్తుండగా వ్యాన్ పైనుంచి జారిడ్డాడు. ఈ ప్రమాదంలో తలకు తీవ్రగాయాలు తగలడంతో స్థానికులు, కుటుంబ సభ్యులు శ్రీకాకుళంలోని ఓ ప్రైవేటు ఆసుపత్రికి తరలించారు. అక్కడ చికిత్స పొందుతూ బుధవారం ఉదయం మృతి చెందాడు. దీనితో మల్లి గ్రామంలో విషాదఛాయలు అలముకున్నాయి. మృతుడికి తండ్రి బిడ్డిక శ్రీనివాసరావు ఉన్నారు.

రైలు ఢీకొని గుర్తుతెలియని వ్యక్తి మృతి

బొబ్బిలి: బొబ్బిలి- డొంకినవలస రైల్వే ట్రాక్‌లో ఫ్లైఓవర్ సమీపంలో గుర్తుతెలియని యువకుని మృతదేహం పడి ఉంది. విజయనగరం రైల్వే ఎస్‌ఐ రవి వర్మ తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. సుమారు 35 ఏళ్ల వయస్సు కలిగిన వ్యక్తి రైలు నుంచి జారిపడడం లేదా, రైలుఢీకొనడంతో పట్టాల సమీపంలో మృతి చెందాడని తెలిపారు. నలుపురంగు ఫ్యాంట్ ధరించి ఉన్నాడని, ఇంకెటువంటి ఆధారాలు అతని వద్ద లభ్యం కాలేదన్నారు. మంగళవారం ఈ ప్రమాదం జరిగి ఉంటుందని భావిస్తున్నారు. మృతునికి సంబంధించిన సమాచారం ఏదైనా ఉంటే తనకు (9490617089 లేదా బొబ్బిలి రైల్వే పోస్టు ఇన్‌చార్జి బండారు ఈశ్వరరావు (9491813163 నెంబరుకు సమాచారం అందజేయాలని ఎస్‌ఐ రవి వర్మ తెలిపారు. మృతదేహాన్ని విజయనగరం ప్రభుత్వ ఆసుపత్రి మార్చురీలో భద్రపరిచినట్లు తెలిపారు.

ఆంధ్రప్రదేశ్ అన్ని రంగాల్లో అభివృద్ధి చెందాలి

విజయనగరం రూరల్: ఆంధ్రప్రదేశ్ అన్ని రంగాల్లో అభివృద్ధి చెందాలని ఆకాంక్షిస్తున్నట్టు ఎస్టీ కమిషన్ ఛైర్మన్ డాక్టర్ డీవీజీ శంకరరావు ఒక ప్రకటనలో తెలిపారు. రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు, ఆయన మంత్రివర్గ సహచరులకు ఆయన శుభాకాంక్షలు తెలిపారు. ప్రజలందరికీ సంక్షేమం, సాధికారిత కల్పించే దిశగా ముందడుగు వేయాలని కోరారు. ఆదివాసీల పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించి, వారి జీవితాల్లో వెలుగులు నింపాలని ఆకాంక్షించారు.

ఎన్నికల సిబ్బందికి ధ్రువ పత్రాలు మంజూరు చేయాలి

కలెక్టరేట్, జూన్ 12: జిల్లాలోని ఎన్నికల నిర్వహించే సిబ్బందికి ధ్రువపత్రాలను వెంటనే మంజూరు చేయాలని ఏపీటీఎఫ్(1938) నాయకులు కోరారు. బుధవారం డీఆర్‌వో అనితకు వినతి పత్రం సమర్పించారు. హోం ఓటింగ్ విధులు నిర్వహించేవారి డ్యూటీ సర్టిఫికెట్లు అందజేయాలని కోరారు.



వినతి పత్రం ఇస్తున్న దృశ్యం

ఘనంగా అవనాపు విజయ్ పుట్టిన రోజు

దాసన్నపేట: టీడీపీ నగర నాయకులు, యువనేత అవనాపు విజయ్ పుట్టినరోజు వేడుకలు బుధవారం, కుటుంబ సభ్యులు, అభిమానుల మధ్య తన స్వగృహంలో ఘనంగా జరిగాయి. నగరంలోని ప్రేమ సమాజం, ఏటీసీ వృద్ధాశ్రమంలో తల్లి చిన్నమ్మలు, భార్య భార్గవి, పిల్లా విజయ్‌కుమార్‌తో కలసి వృద్ధులకు పండ్లు, ఆహారాన్ని అందించారు. విజయ్ అభిమానులు ఏర్పాటు చేసిన రక్తదాన శిబిరానికి భారీగా యువకులు రక్తదానం చేశారు. ఏటా తనపుట్టిన రోజువేడుకలను వృద్ధులు, అభిమానుల మధ్య జరుపుకోవటం ఆనందంగా ఉందని విజయ్ అన్నారు. ముఖ్యమంత్రిగా నారా చంద్రబాబునాయుడు ప్రమాణ స్వీకారం రోజునే పుట్టిన రోజు వేడుకలు జరుపుకోవటం ఎంతో ఆనందంగా ఉందన్నారు. రౌతు చంటి, గాడు అప్పారావు, హంసశ్రీను, తదితరులు పాల్గొన్నారు.



అభిమానులు, కుటుంబ సభ్యుల మధ్య అవనాపు విజయ్ పుట్టినరోజు వేడుకలు

బొల్లినేని మెడ్‌స్కిల్స్ విద్యార్థినికి బ్రిటన్‌లో కొలువు

● ఏడాదికి రూ.37 లక్షలు వేతనం

శ్రీకాకుళం రూరల్: బొల్లినేని మెడ్‌స్కిల్స్‌కు చెందిన పారామెడికల్ విద్యార్థినికి బ్రిటన్‌లో కొలువు లభించింది. గుంటూరు జిల్లా తెనాలికి చెందిన నన్నం నిస్సీ లియోన్ రాగోలు జెమ్స్ ఆసుపత్రి ప్రాంగణంలో ఉన్న 'బొల్లినేని మెడ్‌స్కిల్స్'లో బీఎస్సీ కార్డియాలజీ పూర్తి చేసింది. అనంతరం ఇంటర్న్‌షిప్ కోసం సికింద్రాబాద్‌లో కిమ్స్ హాస్పిటల్‌లో చేరి అక్కడ శిక్షణ పొందుతూనే ఇంగ్లిషులో నైపుణ్య శిక్షణను తీసుకుంది. బ్రిటన్‌లో నేషనల్ హెల్త్ సర్వీస్‌కు చెందిన ప్రముఖ ఆసుపత్రిలో ఉద్యోగిగా నిస్సీ ఎంపికైంది. ఏడాదికి రూ.37 లక్షల వేతనం ఆమెకు లభించనుంది. మొట్ట మొదటిసారిగా బీఎస్సీ నుంచి పారామెడికల్ విద్యార్థిని ఇంత ఘనతను సాధించినందుకు ఆమెను జెమ్స్ మెడికల్ కాలేజీ చీఫ్ మెంటార్ డాక్టర్ బొల్లినేని భాస్కరరావు అభినందించారు. సంకల్పం, నైపుణ్యం ఉంటే విజయం రుజువైందన్నారు. బొల్లినేని మెడ్‌స్కిల్స్ సంస్థ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ నాగేశ్వరరావు అభినందించారు.



విద్యార్థినిని అభినందిస్తున్న చీఫ్ మెంటార్ బొల్లినేని భాస్కరరావు

ఎట్టకేలకు బోర్ల మరమ్మతు

బొబ్బిలి, జూన్ 12: బొబ్బిలి మున్సిపల్ పరిధిలోని ఇందిరమ్మకాలనీలో ఎట్టకేలకు బోరు బావులు మరమ్మతుకు నోచుకున్నాయి. ఈ కాలనీలో సుమారు రెండు నెలల నుంచి బోరు బావులు మరమ్మతుకు గురికావడంతో తాగు నీటికి కటకటలాడుతున్నామని కాలనీవాసులంతా గగ్గోలు పెట్టారు. నాయకులకు, అధికారులకు, మున్సిపల్ సిబ్బందికి తాగునీటి సమస్యపై చెప్పి చెప్పి విసిగిపోయారు. అయినా ఎవరూ స్పందించలేదు. బోర్ల మరమ్మతులకు అవసరమైన మెటీరియల్ లేదని కుంటిసాకులు చెప్పి తప్పించుకునేవారు. ప్రతి మున్సిపల్ కౌన్సిల్ సమావేశంలో తాగునీటి సరఫరా నిర్వహణ కోసం, బోర్ల కోసం లక్షలాది రూపాయలను కేటాయిస్తూ తీర్మానాలు చేసేవారు. ఆ నిధులన్నీ ఎటు పోతున్నాయో అర్థం కావడం లేదని స్థానికులు తీవ్ర విమర్శలు గుప్పించారు. వేసవిలో తాగునీటి ఎద్దడిని నివారించకుండా సమస్యను మరింత జటిలం చేయడంపై ఆక్షేపణ వ్యక్తం చేశారు.

బాలకార్మిక వ్యవస్థను అంతం చేద్దాం

విజయనగరం రింగురోడ్డు, జూన్ 12: ది లెప్రసీ మిషన్, హీల్ ప్రాజెక్టు సంయుక్త నిర్వహణలో చెల్లూరు గ్రామంలో అంతర్జాతీయ బాల కార్మిక వ్యతిరేక దినోత్సవం సందర్భంగా అవగాహన కార్యక్రమాన్ని బుధవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రాజెక్టు ప్రతినిధి తాలాడ దీప్తి మాట్లాడుతూ బాలలను పనిలో పెట్టుకోవడం నేరమన్నారు. బాల కార్మిక వ్యవస్థ నిర్మూలన కోసం అనేక చైతన్య కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్టు తెలిపా రు. పిల్లలు పనికి పోకుండా బడిలో చేరేలా తల్లిదండ్రులు సహకరించాల న్నారు. గ్రామీణ ప్రాంతాల్లో బాల కార్మిక వ్యవస్థ నిర్మూలన కోసం ప్రతి ఒక్క రూ కృషి చేయాలన్నారు. సీడీవో, ఎం.వంశీ, విద్యార్థులు పాల్గొన్నారు.



ప్లకార్డులు ప్రదర్శిస్తున్న విద్యార్థులు